# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 25 మే, 2025 | పేజీలు : 08


## వైద్యరంగంలో ఎంజిఎం కీలకం



వివరాలు మెయిన్‌లో...

# జిపిఒ పరీక్ష నిర్వహిణకు ఏర్పాట్లు పూర్తి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** గ్రామపాలన అధికారులు (జీపీవో) పరీక్ష నిర్వహిణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. శనివారం సిసిఎల్‌ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు . పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఏవో విశ్వ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పచ్చిరొట్ట విత్తనాలతో భూసారం పెంపు

### ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** పచ్చిరొట్ట విత్తనాలు వాడడం వల్ల భూమ మంచి పదునెక్కి భూసారం పెరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆర్గానిక్ ఫార్మింగ్ దిశగా రైతులను వ్యసాయశాఖ అధికారులు, సిబ్బంది ప్రోత్సహించాలని, రాబోయే తరాలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. భవిష్యత్‌కు వ్యవసాయమే రక్షని వాతావరణాన్ని పరిరక్షించకపోతే వ్యవసాయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. పంట చేతికి వచ్చాక మిగిలిన చెత్తను కాల్చకూడదని, దాన్ని వాళ్ళ భూమిలోనే ఉంటే ఎరువు, తేమ తగ్గిపోతుందని, వాతావరణం కలుషితం అవుతుందని అలాగే తర్వాత వేసే పంట కూడా రైతు నష్టపోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలతో జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, ఏడిఏ విజయ్ చంద్ర, కాంగ్రెస్ నాయకులు ఆరేంద్ర వెంకటేశ్వరాచారి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అన్నారం నుంచి కాళేశ్వరం వరకు భారీగా

# వాహనాల ట్రాఫిక్ జామ్

### వర్షంలో కాలినడకన వెళ్లి ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన ఎస్‌పి కిరణ్



2 లో

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలు అందించడమే

# విజయ డెయిరీ లక్ష్యం

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ :** విజయ డెయిరీ ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలను అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్‌లోని విజయ డైరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డైరీ నూతన పాల పదార్థాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అనుసంధానం చేసే రీతిలో తాను చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్‌లో

తరువాయి 2లో

# అన్నారం నుంచి కాళేశ్వరం వరకు భారీగా వాహనాల ట్రాఫిక్ జామ్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంంగలోకి దిగి కలెక్టర్, రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి కొన్ని ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ప్రదేశాలను సిద్ధం చేశారు. పుష్కరాలకు వీకెండ్ సందర్భంగా శనివారం వేలాది వాహనాల్లో తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సిఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జామ్ మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాలకు లక్షలాదిగా తరలివస్తుండడంతో పాటు పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిరావడంతో భక్తుల భద్రతా, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, పోలీసు యంత్రాంగం నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పుష్కరాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షిత ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/దుగ్గొండి:** మండలంలోని రేఖంపల్లి గ్రామానికి చెందిన యాట రవి ఇటీవల మృతిచెందాడు. శనివారం రవి కుటుంబానికి రేఖంపల్లి గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదారపు కన్నయ్య, గట్టికొప్పుల నర్సింహస్వామి, ఆసల ఐలయ్య, ఆసల అశోక్, కానుగుల కోటి, పింగిలి రవీందర్, రంపీస చిరంజీవరావు, సోమిడి బిక్షపతి, చెలిక సత్యం, పొన్నం శివ, పొన్నం వేణు, పొన్నం శ్రవణ్, చెలిక తిరుపతి, ఒలిగే సురేష్, మాదారపు రాజేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులను భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చర్యలు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపెల్లి బాబు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పోలీస్ స్టేషన్ లో సిపిఎం నాయకులు లిఖిత పూర్వకగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 601/1/1 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను శనివారం తెల్లవారు జామున సుమారు 3.30 నిమిషాలకు కాకతీయ నగర్ గ్రామానికి చెందిన భూస్వామి భైరబోయిన వెంకటయ్య, తండ్రి బాలయ్య, తన కుమారులు విజయ్, రాంప్రసాద్, బాలకిషన్, గుర్తు తెలియని వ్యక్తులు 4గురు వ్యక్తులు మహేంద్ర టియు 300 కారులో గుడిసె వాసుల మీద దాడి చేయడానికి మారణాయుధాలతో వచ్చారు. వారిని చూసి గుడిసెలో నివాసం ఉంటున్న ఒక మహిళా గట్టిగ అరవగా గుడిసెలో నివాసం ఉంటున్నవారు అందరూ లేచేసరికి గుడిసెలు ఎలా ఖాళీ చెయ్యరో మీ సంగతి చూస్తా అంటూ అక్కడినుండి కారులో పారిపోవడం జరిగిందన్నారు. గతంలో కూడా ఒకసారి మారణ ఆయుధాలతో దాడి చేసి గుడిసెలను కాలబెట్టిన ఘటనలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు ఉన్నప్పటికి వారిలో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా మాకు రక్షణ కల్పించి అర్ధరాత్రి మా పై దాడికి ప్రయత్నం చేసిన వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బి లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ వరంగల్ :** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజ్ మా ట్లాడుతూ కొండా దంపతులు ఆదేశం మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వాడవాడలా కేక్ కటింగ్ కార్యక్రమం, ఆస్పత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం, మహేష్ గౌడ్ పేరు మీద దేవాలయాల్లో పూజా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపెల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు జారతి, రమేష్, కత్తెరసాల వేణుగోపాల్, కురిమిళ్ళ సంపత్, మబ్బు ప్రవీణ్, చిట్టి మల్ల రమేష్, కాసం పున్నం, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్ విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్‌ను విజయవంతం చేయాలని డిప్యూటీ మాస్ మిడియా అధికారి ఈదురు అనిల్‌కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేట, కీర్తి నగర్లలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాచ్ అప్ ఇమినైజేషన్ సెషన్స్ పర్యవేక్షించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో మునిసిపాలిటీ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఎండాకాలంలో చర్మ వ్యాధులు ,నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, ఎండదెబ్బ మొదలగు వ్యాధులు వస్తాయన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారంతా అసంక్రమిత వ్యాధులకు పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా ప్రకారం క్రమం తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు నయమయ్యే అవకాశం ఉంటుందన్నారు .అలాగే సంక్రమిత వ్యాధులు వచ్చినట్లయితే వెంటనే డాక్టర్ సలహా ప్రకారం చికిత్సలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ కు దగ్గరలో ఉన్న ఇటుక బట్టీల వరకు వెళ్లి వ్యాక్సినేషన్ సెషన్ను పరిశీలించి, అనంతరము ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతము, కామెర్లు, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా , జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపు నొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరిగిందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించి వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఓ లు కొర్నిల్, వైకుంతం, ఆరోగ్య కార్యకర్తల, మునిసిపాలిటీ సూపర్వైజర్స్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన పాలు అందించడమే విజయ డెయిరీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

విజయ డైరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లోటు బడ్జెట్ అధిగమించి అన్ని సమస్యలను తీరుస్తుంది అని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డైరీ నూతన ఉత్పత్తులు సామాన్య ప్రజలు వినియోగించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెలవప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జాతాల ప్రారంభం



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ఎంసిపిఐ(యూ) ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఎంసీపీఐ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు భాషకార్ల బాబు కోరారు. శనివారం అబ్బని కుంట లో ప్రచార జాతలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 ,27,28 తేదీలలో జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. గత పాలకుల అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను చేపట్టేందుకు ఈ మహాసభల్లో నిర్ణయాలు తీసుకోబోతున్నామన్నారు. మా సభలకు రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర, వివిధ రాష్ట్రాల నాయకత్వం హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్రావు, సింగతి సాంబయ్య, అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు మాదం తిరుపతి, తాటికొండ రవి, రమేష్, నర్సయ్య, రాజేష్, అరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జిట్టబోయిన వెంకటలక్ష్మి కొమురయ్య యాదవ్‌ల పుత్రుడు రాకేష్ యాదవ్‌రమ్య వివాహానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఉద్యమకారుల సంఘం రాష్ట నాయకుడు నలమాస రమేష్, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, సోమయ్య, నాయకులు ఆదినారాయణ, దేవేందర్, భార్గవ్, వెంకన్న,మహేందర్‌రెడ్డి,బిక్షపతి,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం /శాయంపేట :** శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్జీవో పుష్పగిరి ఐ హాస్పిటల్ సికింద్రాబాద్ వారు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు అన్నారని కండ్లు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరు కండ్లను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ గౌస్ మాజీ సర్పంచ్ వొంటేరు వనమ్మ వీరస్వామి, సునీల్ ,రాజ్ కుమార్, కర్ణాకర్, వైద్యులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

### వరంగల్ ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రతి విద్యార్థి జీవితంలో టీచర్ పాత్ర గొప్పదని వరంగల్ ఎంపి కడియం కావ్య అన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో గత ఐదు రోజులుగా జనగామలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ఎంపి కవిత ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కట్టుబడి ఉండి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రైయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోదన జరగాలని, తరగతి గదుల్లో ఎవరు ఫోన్ వాడకుండా విద్యార్థులతో గడపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు ప్రతి విద్యార్థిలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. నేడి పోటీ ప్రపంచంలో ఎంతో శ్రద్ధ, క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తేనే రాణించగలమన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని, ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగానే ఉంటూ రోజు రోజుకు వస్తున్న మార్పులు, పరిజ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అందరు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అయినందున వారి జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. విద్యార్థులకు మంచి విద్యా నైపుణ్యం అందించగలిగితే వారు సూపర్ పవర్‌గా ఎదుగుతారని వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందన్నారు. విద్య ద్వారానే జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయుల ప్రయత్నాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న, డిసిడిఓ గౌసియాబేగం, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు ప్రతి మండలానికి ఒక్క పైలెట్ గ్రామం ఎంపిక కాబడిన వాచ్య తండా గ్రామపంచాయితి మొత్తం ఇందిరమ్మ ఇల్లు 69 కాగా, ఇందులో ఇప్పటి వరకు 51 ఇల్లు మార్కవుట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 32 ఇల్లు బేస్‌మెంట్ లెవల్ పూర్తి కావడం జరిగిందన్నారు. రూమ్ లెవల్ పనులు 10 ఇల్లు పూర్తి అయ్యాయన్నారు. శనివారం జిల్లాలో మొదటి సారిగా ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులైన భూక్య అంబిక ఇంటికి స్లాబ్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాచ్య తండా పంచాయితి కార్యదర్శి భూక్య లింగం, తండా గ్రామ పంచాయితి కాంగ్రెస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బాష, వెంకటేష్, ప్రజలు పాల్గొన్నారు.

## మాటేడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా సురేశ్



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని మాటేడు గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర సురేశ్‌ను ఎన్నుకున్నారు. శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో మాటేడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర సురేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నలమాస మహేశ్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, కల్వకొలను దినేశ్, బొల్లం రాములు, సుమన్, మహంకాళి సురేందర్, తలారి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఏకత్వం, శాంతి సామరస్య స్థాపనకు

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు

### వరంగల్ జిల్లా జడ్జి విబి నిర్మల గీతాంబ



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా, శాంతిపూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని, వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి విబి నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్‌లో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్‌బి నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్‌లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్, పాపాయిపేట్ చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని, వారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు. రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పిలు రహితమైన తీర్పులన్నారు. ఈకార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి ఎం సాయికుమార్, ఆయా కమ్యూనిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి బోధన పరమైన నైపుణ్యాలతో విద్యాభివృద్ధి

### జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** వృత్తి బోధనపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ,రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ తెలంగాణ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన పై కోర్స్ డైరెక్టర్ మండల విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాద్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిఓణ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు నేర్పించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ ఉపాద్యాయులతో పాటు పాఠాశాలలపై నమ్మకం ఏర్పడి పాఠశాలలు పది కాలాలపాటు నిలుస్తాయని అన్నారు.అనంతరం అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్.మండల విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి శిక్షణలో నేర్చుకున్న బోధనపరమైన మెళుకువలను ఉపయోగించి విద్యార్థులకు నేర్పితే అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడి ఉత్తమ ఫలితాలు వెలువడతాయని అన్నారు.వృత్తిపరమైన నైపుణ్యాలతో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్‌గా బాద్యతలు నిర్వర్తించిన నవీన ,స్పందన ,మనోజ్, సాంబయ్య, అర్జున్, సదయ్య, కుమార స్వామి, రాంబాబులకు విద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు శాలువాలతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తిరుపతి,కాళ్యాణి,శంకరవ, శ్రీను, రాజుకుమార్, సునీత, కోటేష్, మొండయ్య, ఎర్రయ్య, పద్మ, శ్యామ్, స్రవంతి, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** పాఠశాల విద్యాశాఖ, జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఎల్లాపూర్ సమీపంలోని మాంటిసోరి పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ శనివారం ముగిసింది.హనుమకొండ, హసన్ పర్తి, భీమదేవరపల్లి, ఆత్మకూరు,దామెర, ధర్మసాగర్, ఎల్కతుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ, తెలుగు, జీవశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఐదు రోజులపాటు ఆయా విషయాలకు సంబంధించిన విషయనిపుణులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపాధ్యాయులకు వివిధ అంశాలపై బోధన చేశారు. అదేవిధంగా నార్కోటిక్స్, డ్రగ్స్ శాఖకు చెందిన డి.ఎస్.పి వెంకన్న, షీ టీం కు చెందిన ఎస్.ఐ విద్యాసాగర్ ఆయా విషయాలలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిని డి. వాసంతి, ఏఎంఓ శ్రీనివాస్ రెడ్డి శిక్షణను సందర్శించి పలు సూచనలు చేశారు. జీసీడీవో సునీత, మూడు సబ్జెక్టులకు సంబంధించిన డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న వ్యక్తికి మొబైల్ అందజేత



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి బస్ స్టాప్ లో శనివారం మోత్కులపల్లి గ్రామానికి చెందిన గొర్ల స్వరూప భర్త కుమార స్వామి (మాజీ సర్పంచ్) ఎల్కతుర్తి బస్టాండ్ లో బస్సు ఎక్కే క్రమంలో మొబైల్ ను మరిచి తన గ్రామానికి వెళ్ళాడు.ఆ మరిచిన మొబైల్ ను గమనించిన కంట్రోలర్ ఆ మొబైల్ ను తీసుకుని ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కి అప్పగించాడు. అట్టి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి సమాచారం అందించి, మొబైల్ అందజేశాడు. నిజాయితీని చాటుకున్న ఎల్కతుర్తి బస్ స్టాప్ కంట్రోలర్ వెంకటేశ్వర్లని ఎస్సై అభినందించారు. ఈరోజుల్లో ఫోన్లను ఏదేని వస్తువులను కాజేసే వ్యక్తులను చూస్తున్నాం ,కానీ మర్చి వెళ్లిన వ్యక్తి మొబైల్ మాకు అందజేసిన ఇలాంటి వ్యక్తులు ప్రతి మండలంలో, గ్రామాల్లో ఉంటే మాకు భారం తగ్గించిన వాళ్ళు అవుతారని ఆయనను ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పొగిడారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని బిసికాలనీకి చెందిన సుదగాని మునేందర్ గత సంవత్సరం నుంచి క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి ఆదర్శ యూత్ సభ్యులు అండగా నిలిచారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు లక్కీ, హనీ లు ఉన్నారు. వారిని యూత్ సభ్యులు శనివారం పరామర్శించి, ఓదార్చారు. కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎల్లప్పుడూ ఆదర్శ యూత్ అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని కల్పించారు. యూత్ ఆధ్వర్యంలో రూ.16 వేలు, కాలనీ ప్రజలు రూ.4200 ఆర్థిక సహాయాన్ని అందించి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల సహకార సంఘం సొసైటీ ఎన్నికలు నిర్వహించాలి

### జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** గొర్రెలు, మేకల సహకార సంఘం గ్రామ (సొసైటీ) ఎన్నికలు వెంటనే నిర్వహించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో ప్రజా సంఘాల కార్యాలయంలో మహబూబాబాద్ పట్టణ సొసైటీ అధ్యక్షులు దేవనబోయిన మల్లేశ్ అధ్యక్షతన టౌన్ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో గొర్రెలు, మేకల సహకార సంఘం గ్రామ సొసైటీ ఎన్నికలు సమయం అయిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని, దీంతో గ్రామ సొసైటీలన్నీ కూడా కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో పూర్తిస్థాయిలో పశు వైద్యులు లేకపోవడం వలన పశువైద్యం కోసం ప్రైవేట్ వారిపై ఆధారపడాల్సి వస్తుందని, దీంతో వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పశు సంవర్ధకశాఖ సరైన నిధులు కెటాయించడంతో పాటు సరిపడా మందులు అందించాలని కోరారు. ఇప్పటికే గత రెండు సంవత్సరాలుగా గొర్రెలు, మేకలకు నట్టల మందు రాకపోవడం వల్ల గ్రామ స్థాయిలో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దూదిమెట్ల మోహన్‌రావు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ టౌన్ నూతన కమిటీ ఎన్నిక...**
నూతన కమిటీని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేవనబోయిన మల్లేశ్, అధ్యక్షులుగా గంద్రకోటి కుమార్, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులుగా అమ్మడగాని రఘు, సోమనబోయిన లింగయ్య, చెట్ల రాములు, కోడి మురళి, సహాయ కార్యదర్శిగా దేవనబోయిన శ్రీను, ఎర్ర శ్రీను, రేఖ నవీన్, కోశాధికారి ఎడ్ల శ్రీను, గౌరవ సలహాదారులుగా రేఖ దేవేందర్, కోడి శ్రీను, నేతుల వెంకన్న, అమడగాని దామోదర్, నాయకులు మానక శ్రీను, మహేశ్, రాములు, వెంకన్న, శ్రీను, చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వార్తలతో ఆందోళన వద్దు.. జాగ్రత్తలు మేలు

### సామాజికవేత్త, మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కరోనా మనల్ని వదిలిపెట్టదు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ దానితో సహజీవనం చేయటం నేర్చుకోవాలని, ఈ పరిస్థితి మనకు కొత్త ఏమీ కాదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని సామాజికవేత్త, మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ అన్నారు. కరోనా మళ్లీ వ్యాపిస్తున్నదని, ఆ ఊర్లో కేసులు వెలుగు చూశాయి.. ఇక్కడ కరోనా సోకింది.. అంటూ వచ్చే వార్తలకు ఆందోళన చెందకుండా వాస్తవాలను తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్పుడే వండిన పోషకాహారం ప్రతిరోజు తీసుకుంటూ స్ట్రీట్ ఫుడ్ ను తీసుకోకపోవడం మంచిదని అన్నారు. ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు పోషకాహారాన్ని అందించాలని జంక్ ఫుడ్ జోలికి వెళ్లకపోవడం మంచిదని పోషక విలువలు, రోగ నిరోధక శక్తిని పెంచే చిరుధాన్యాలను, తాజా పళ్ళను, డ్రై ఫ్రూట్స్ ఆహారంలో భాగంగా చేసుకుంటే ఇలాంటి వ్యాధులు చాలావరకు నివారించవచ్చుఅని ఆయన అన్నారు. చేతులు శానిటైజన్స్ చేసుకోవడం మంచిదని విందులు వినోదాలకు వెళ్ళినప్పుడు మాస్కులు వాడాలన్నారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఒకవేళ కరోనా లక్షణాలు కనబడితే సొంత వైద్యం కాకుండా ఆలస్యం చేయకుండా నిపుణులైన డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. టీవీలు పేపర్లలో వచ్చే వార్తలకు మాత్రం గాబరా పడకుండా ధైర్యంగా ఉండి కరోనాను ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పింకేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం జనగామ మున్సిపాల్టీ కార్యాలయంలో సెక్షన్ల వారిగా అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో లేఅవుట్ ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 2020లో వచ్చిన ధరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరిగ తగతిన పూర్తి చేయాలని, ఈ నెల చివర వరకు పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే వార్డుల్లో చెత్త సేకరణ పాయింట్లు, ప్రతి రోజు చెత్త తరలింపు జరిగే ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రహాదారులు, ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్త సేకరణను మరింత మెరుగ్గా నిర్వయించాలని సూచించారు. కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు క్రమం తప్పకుండా జరగాలని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. అదే విధంగా పురపాలికకు సంబంధించిన రిజిస్టర్‌లు, రికార్డులు, ఖాతాలను సక్రమంగా నిర్వయించాలని సూచించారు. ఆయా వార్డుల వారిగా నివాసగృహాల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలపై ఆరా తీశారు. వంద శాతం వసూళ్ల లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, శానిటరి ఇన్స్‌పెక్టర్ గోపయ్య, ఆర్ఓ శ్రీనివాసస్వామి, టిపిఎస్ ప్రశాంతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### స్ఫూర్తి కార్యక్రమం ద్వారా

## పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు ప్రేరణ



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో ప్రోత్సాహం, ప్రేరణ కల్పించడానికి ప్రత్యేకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పదవ తరగతి పరీక్ష రాసి ఫెయిల్ అయిన 649 మంది విద్యార్థులకు శనివారం జిల్లావ్యాప్తంగా గీసుగొండ, సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నర్సంపేట, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారంతో విద్యార్థులకు అధికారులు, నిపుణుల చేత ప్రత్యేకంగా ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. పదవ తరగతిలో విఫలమైన పిల్లలు నిరుత్సాహపడకూడదని, విఫలం విజయానికి తొలిమెట్టు అని, వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగుపరచుకోవడానికి ఒక అవకాశమని, ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని, భవిష్యత్తును నిర్ణయించదని, విద్యార్థుల తల్లిదండ్రులు, స్నేహితుల సహకారంతో మళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణం కావాలన్నారు. జీవితం అంటే కేవలం మార్కులే కాదని, అసలు అవి దేనికి ప్రామాణికమే కాదని, ఫెయిల్ అయినంత మాత్రాన ఓడిపోయినట్లు కాదని, మేధావులు క్రీడాకారుల వ్యాపారులు పరీక్షల్లో తప్పిన వారే అని, విఫలానికి కారణాలు తెలుసుకొని ఓడిపోయిన ప్రతిసారి కసితో చదివి విజయం సాధించాలని విద్యా నిపుణులు, అధికారుల ద్వారా విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమాల్లో 11 మండలాల మండల ప్రత్యేక అధికారులు డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఎస్సిసంక్షేమశాఖ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, మండల విద్య శాఖ ఆధికారులు , ప్రాధానోపాధ్యాయులు, తదితరులుపాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### డిఎల్‌పిఒ గంగా భవాని



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలో ఎన్నో ఏండ్లు గా లైసెన్సులు లేకుండా వివిధ రకాల వ్యాపారం చేసే యాజమాన్యంపై హనుమకొండ డిఎల్ పిఓ గంగా భవాని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో పలు వ్యాపారస్తుల షాపులపై ఆకస్మిక తనిఖీ చేయగా ఏఒక్కరి వద్ద కూడా ట్రేడ్ లైసెన్స్ లు లేక పోవడమే కాకుండా డి ఎల్ పి ఒ పై తిరుగుబాటు కు ప్రయత్నిచ గా ఇది గమనించి డి ఎల్ పి ఒ గ్రామ పంచాయతీ కార్యదర్శి జూల రవి కుమార్,గ్రామ కారోబార్లు చింతల సాంబయ్య, సిద్దేశ్వర కళ్యాణ్ ల పై ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్ ఐ సురేష్ సమక్షంలో బెల్ట్ షాప్ నిర్వహణ అధికారి తో చికెన్ షాపు యాజమాన్యం తో పాటుగా పలు షాపుల యాజమాన్యం కు నోటీసులు మంజూరు చేసి ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని అలాగే అనుమతులు లేకుండా నిర్మించే చేపట్టరాదని ఇండ్లను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. వ్యాపారస్థులు లైసెన్సులు లేకుండా వ్యాపారం చేసుకోవడం వలన లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామపంచాయతీకి నిధులు రాకపోవడంతో ఏ విధంగా ప్రశ్నించారు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జూల రవికుమార్, చింతల సాంబయ్య,సిద్దేశ్వర కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అవగాహన




**ప్రజాపక్షం / వేలేరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని వేలేరు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా హౌసింగ్ డి ఇ సిద్దార్థ నాయక్ హాజరై మాట్లాడుతూ తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలుపుతూ లబ్ధిదారులు ప్రభుత్వ ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారు నియమ నిబంధనలు పాటించాలని వారికి కావాల్సిన ఇసుక, మొరం లాంటి వాటికోసం మండల అధికారుల అనుమతులు తీసుకోవాలని కోరారు. తహసిల్దార్ కోమీ మాట్లాడుతూ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక, మొరం కావలసినవారు కార్యాలయంలో సంప్రదించాలని అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శులు తక్షణమే రేషన్ కార్డుల విధివిధానాలను పూర్తిచేయాలని అన్నారు కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ డిఇ సిద్దార్థ నాయక్, లేబర్ ఆఫీ సర్ చాణక్య, డి ఎల్ పి ఒ గంగా భవాని,ఎంపీడీఒ లక్ష్మీ ప్రసన్న, ఎంఆర్ ఒ కోమి, హౌజింగ్ ఎ ఇ సుష్మ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మచారి, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిఅరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, మసూద్, రమేష్, సిద్దుల గుట్ట చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, నర్సింగరావు, కరుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, నాగేష్, కరుణాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్‌పాల్గొన్నారు.

# సత్యసాయి సంస్థ సేవలు అద్భుతం

**ప్రజాపక్షం/కొండపాక:** ఏమి ఆశించకుండా సత్యసాయి సంస్థలు అందిస్తున్న సేవలు ఎంతో అద్భుతమైనవని ఇండియన్ బ్యాడ్మింటన్ ఛీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపి చంద్ అన్నారు.కొండపాక ఆనందనిలయం శివారులోని సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ రీసర్చ్‌ను శనివారం సందర్శించారు.సత్యసాయి సంజీవనిఆసుపత్రిలో ఈ నెల 13 నుంచి 23 వరకు నాలుగవ సెషన్లో 25 చిన్నారుల గుండె ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా గిఫ్ట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపి చంద్ గుండె ఆపరేషన్ చేయించుకున్న పిల్లల తల్లితండ్రులతో మాట్లాడి వారి అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ఉన్న ప్రాంత అభాగ్యులకు సైతం సత్యసాయి సేవలు అందడం అదృష్టం అన్నారు.ఇదంతా దైవం చేపిస్తున్నట్టుగా కనబడుతుందని పే ర్కొన్నారు.ఈ భగవత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని సేవా తత్పరతను పెంపొందించుకోవాలన్నారు.కొందరు మోక్షం కోసం, వారి స్వార్థం కోసం సేవ లు అందిస్తారు.కానీ సత్యసాయి నిస్వార్థంగా అం దిస్తూ త మ పిల్లలుగా చూసి మరో జీవితాన్ని ఇవ్వడం మా మూలు విషయం కాదన్నారు.పిల్లల ఆరోగ్యం కోసం తల్లిత ండ్రుల ఆనందం కోసం మరో జీవితాన్ని అందిస్తున్న ఆసుపత్రి నిర్వాహకుల డాక్టర్లు సిబ్బంది సేవలు అద్భుతమన్నా రు.

**జీవితంలో పవిత్రమైన పర్వదినం**

పుట్టుకతో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 108 మంది పిల్లలకు ఆపరేషన్‌లు పూర్తి చేసి విజయవంతమైన రోజు జీవితంలో పవిత్రమైన పర్వదినమైన రోజని సత్యసాయి సంజీవని హార్ట్ సెంటర్‌లో గిఫ్ట్ ఆఫ్ లైఫ్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు.ఇది సేవా మందిరమని ఇప్పటి వరకు 108 మంది పిల్లలకు జీవనదానం పొందారని పేర్కొన్నారు.ఇందతా దేవుని ఆశీర్వాదమని దైవ ప్రేమను బిడ్డ గుండెలోకి పెట్టామన్నారు.వీరంతా భవిష్యత్‌లో సమాజానికి సేవ అందిచేది సమయం చెప్తుందన్నారు.కార్యక్రమంలో వరద రాజన్ కృష్ణన్, ఆపరేషన్ చేసుకున్న పిల్లల తల్లి తండ్రులు వారి అనుభవాలు పంచుకున్నారు.

# మద్యానికి బానిసై యువకుడు మృతి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మద్యానికి బానిసై యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొడం భాగ్య శేఖర్ దంపతులు భీమండిలో నివసించేవారు వీరికి కొడుకు అక్షయ్ సంతానం భర్త నిత్యం తాగుడుకు బానిస కావడంతో కుమారుడిని తీసుకోని అక్కడే వేరుగా ఉండేది.మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన పాపన్నపల్లెలో తమ బంధువులు ఉండటంతో నాల్గు సంవత్సరాల క్రితం తల్లి కుడుకును తీసుకోని ఇక్కకి వచ్చింది.కుమారుడు కూడ తాగుడుకు బానిస కావడంతో తల్లి మందలించిన వినకుండా మండలంలో కూలీ పనులకు వెళ్ళగా వచ్చిన డబ్బులతో నిత్యం తాగుతుండేవాడు.గత 15 రోజుల క్రితం ఇంటి నుండి వెళ్ళిపోయి నిత్యం తాగుడుకు బానిసై స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం గుట్ట వద్ద మృతి చెందాడు.మృతుడి తల్లి కొడం భాగ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

# బస్సును ఢీ కొన్న లారీ..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**అతి వేగంతో లారీ బస్సును ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద గల రాజీవ్ రహదారి పై శుక్రవారం రాత్రి చోటు చోసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కరీంనగర్2 డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు నెం.TS02T1747 కరీంనగర్ నుండి 51 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళ్తుంది బెజ్జంకి క్రాసింగ్ వద్దకు రాగానే వెనక నుండి లారీ డ్రైవర్ అతి వేగంతో అజాగ్రత్తగా నడుపుకుంటూ బస్సును వెనుక బాగంలో బలంగా ఢీ కొనడంతో బ్యాటరీలు,అద్దాలతో పూర్తిగా ధ్వంసమైంది.నిర్లక్ష్యంతో నడుపుతూ ఘ టనకు కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బస్సు డ్రైవర్ శ్రీకాంత్ ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తూ చేస్తున్నటు ఏఎస్ఐ శంకర్రావు తెలిపారు.

# చిన్నారులకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**తల్లితండ్రులు మరణించడంతో అనాథలైన చిన్నారులు ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు. వేసవి సెలవుల్లో సొంత గ్రామమైన కుర్తివాడకు వచ్చారు. చిన్నారులకు ఉండడానికి ఇల్లు లేదు. కూలిపోయిన పూరి గుడిసె మిగిలి ఉంది. ఉండడానికి గృహం లేకపోవడంతో చిన్న గది నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని గ్రామ పెద్దలు, యువకులు, పలువురిని కోరడంతో ఆర్థిక చేయూత నిచ్చుటకు గాను పిఆర్‌టియు టిఎస్ పాపన్నపేట మండల శాఖ పిలుపు మేరకు పాపన్నపేట మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుండి అపూర్వ స్పందన వచ్చింది. సిఆర్‌పి దేవయ్య ద్వారా పూర్తి సమాచారం తెలుసుకొని పిల్లల కనీస అవసరాల కొరకు మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 26 వేల రూపాయల



ఆర్థిక చేయూతనిచ్చారు. ఈ రూపాయలను పీఆర్‌టియు పాపన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం వారికి అందజేయడం జరిగింది. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్, జిల్లా కార్యదర్శి స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షుడు, మండల కార్యదర్శి నాగేశ్వర్, జిల్లా బాధ్యులు మరియు సిఆర్పితదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలను వెంటనే హుస్నాబాద్‌లో చేర్చండి

## అర్‌డిఒకు వినతిపత్రం అందజేసిన బిఅర్ ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** నూతనంగా ఏర్పటు చేసిన అక్కన్నపేట మంలం నుండి వెంటనే హుస్నాబాద్‌కు బదలాయించాలని శనివారం బిఅర్ ఎస్ పార్టీ నాయకులు ఐలేని మల్లికార్జునరెడ్డి అధ్వర్యంలో అర్‌డివోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భఃగా అయన మాటటటట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పటు చేసిన తరువాత బిఅర్ ఎస్ ప్రభుత్వం పరిపాల సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పటు చేసిన మండలాల్లో బాగంగా హుస్నాబాద్ మండల నుండి అక్కన్నపేట ను ఏర్పటు చేసినప్పుడు హుస్నాబాద్ నుండి అక్కన్నపేటకు కొన్ని గ్రామలైన రేగొండ, గోవర్ధనగిరి , గౌరవెల్లి, చౌటపెల్లి, జనగాం గ్రామాలను అక్కన్నపేటలో కలిపారు. అనంతరం ప్రజలు ముఖ్యంగా రైతులు తమ విదార్థులు ప్రతి ఏటా వారి అవసరమగు పలు పత్రాలను పోందే విషయమై వెళ్లెందుకు హుస్నాబాద్ నుండి అక్కన్నపేటకు వెళ్లలన్నదాదాపుయ20 కిలో మీటుర్ల వెళ్ల వలసి వస్తు_దని పలు మార్లు అప్పటి ఎమ్మెల్యే సతీస్‌బాబుకు అయా గ్రామాల ప్రజలు మోరపెట్టకొగా అయా గ్రామాలను మళ్లి హుస్నాబాద్ లో కలుపుటకు సమ్మతించి వాటిని పరిశీలించాలని కొరగా ఎన్నిక అనంతరం అ విషయం అధికారులు మరిపోయారని వెంటనే వాటిని హుస్నాబాద్ బదలాయంచాలని కోరారు. ఎన్నిక ముందకు పొన్నం ప్రభకర్‌గౌడు ప్రజలకు మాట ఇచ్చి నేటికి 15 నెల్లు కావస్తున్న ఇంత వరకు బదాయింపు విషయను అధికారులు పట్టించుకోవడంలేదని అరోపించారు. బదాయింపు గ్రామాల ను కొంత మంది కాంగ్రేస్ నేతలే అడ్డుకుంటున్నారని అరోపించారు. వెంటనే అక్కన్నపేట మండలంలోని అయా గ్రామాలను మార్చకుంటే అ గ్రామ ప్రజలతో అర్‌డివో కార్యలయం ముందు అందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాకాల శ్యాంసుందర్ గౌడు, మాజీ ఎంపిటీసి వెంకటస్వామి, మేకల వికాస్ గౌడు,మల్లయ్యలు పాల్గోన్నారు.

# జీలగ జనుము విత్తనాల పంపిణీ



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, శనివారం జీలుగా విత్తనాల పంపిణీని చేశారు.50 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు.జీలుగా 50 కింటాలు జనుము 20 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్, మండల అధికారి శివరామకృష్ణ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరశురాం.మండల అధ్యక్షుడు వాసరిలింగారావు వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్యశ్రీ, మౌనిక ప్రనూష,రైతులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ

**ప్రజాపక్షం/కొహెడ:**రైతులు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకుంటే నేల భౌతిక స్థితి మెరుగుపడి గుల్లగా మారుతుందని కొహెడ మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు.శనివారం కొహెడ మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో పచ్చి రొట్ట ఎరువుల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 50 శాతం సబ్సిడీ పై కొహెడ మండలంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం, డిసీఎంఎస్‌లో అందుబాటులో ఉన్నాయని, రైతులు పచ్చిరొట్ట వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట ఎరువు లభిస్తుంది.60 కిలోల నత్రజని, 15 కేజీల భాస్వరం, 50 కేజీల పొటాష్ భూమిలో కలుస్తుందన్నారు.పచ్చి రొట్ట ఎరువులు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుందని, నెలలో సేంద్రీయ పదార్థం పెరగడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది, జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటుందని చెప్పారు.భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయన్నారు.కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని, చౌడ భూముల పునరుద్ధరణకు ఉపయోగపడుతుందన్నారు.ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం ఉంటుందన్నారు.విద్యార్థులకు రోడ్డు భద్రత విద్య నేర్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టివచ్చని, వారి ద్వారా తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించవచ్చని అన్నారు.

# గోవులను సంరక్షించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం..




**ప్రజాపక్షం/పాపన్నపేట:**గోవధ ను అరికట్టి గోవులను సంరక్షించాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు బోల కృష్ణ. గోపాల్. భువనేశ్వర్. మాట్లాడుతూ గోవులను విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకోవడమే కాకుండా టన్నుల గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో గోసంతతి అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆటోలు లారీలలో కాకుండా కంటైనర్లు కూడా గోవులను అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై అధికారులు స్పందించి గో హత్యలకు కారణమవుతున్న వారిని కఠినంగా శిక్షించే గో సంతతిని కాపాడాలని వారి విజ్ఞప్తి చేశారు. నాయకులు రాజేష్, హరి బాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండే చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే చట్టాలపై అవగాహన కల్పించాలని, హక్కుల బాధ్యతల గురించి తెలిసినప్పుడే బాధ్యత గల పౌరులుగా తయారవుతారని ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. శనివారం ప్రత్యేక సెషన్స్‌లో భాగంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి తెలియజేయాలన్నారు.

# బొమ్మ మహేష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి:**కొమురవెల్లి మండల కేంద్రంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను, జనగామ డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చిర్జి శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి అరుణల పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామశాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లి ఉత్సవాలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 బ్యాచ్‌కి చెందిన పూర్వ 10వ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారు కలుసుకుని ఆత్మీయ సమ్మేళనంతోపాటు సిల్వర్ జూబ్లి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ముగిసిన వృత్యంతర శిక్షణ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఉపాధ్యాయులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎంఇఒరఘునందన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎంఆర్‌పీలు సబ్జెక్టుల వారీగా తమ అనుభవాన్ని రంగరించి ఆటలు, పాటలు, సామూహిక కృత్యాల ఆధారంగా సమర్థవంతమైన చర్చలతో అందించాల్సిన అంశాలను క్షుణ్ణంగా చేరవేశారని కావున ఉపాధ్యాయులు వాటన్నింటిని విద్యార్థులకు నేర్పించి వారిని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి సత్యం 37 సం॥ రాలు గత 10 రోజుల క్రితం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో ఆర్విఎం హాస్పిటల్ లో హార్ట్ కు సంబంధించిన సర్జరీ చేసి స్టంట్ వేయడం జరిగింది. మళ్లీ రెండు రోజుల తర్వాత చెకింగ్ కొరకు వెళ్లవలసి ఉండేది. ఈరోజు అకస్మాత్తుగా హార్ట్ తో నొప్పి రావడంతో హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది. సత్యం నిత్యం డ్రైవింగ్ చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య అపర్ణ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతూ పిల్లలను చదివించుకుంటున్నారు. ఈ కడుపేదరిక కుటుంబాన్ని నిండు మనసుతో ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. మృతుడు సత్యం కు భార్య అపర్ణ, ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు కీర్తన చిన్న కూతురు శ్రీనిక ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యాపిల్లలు అనాధాలు అయ్యే అవకాశం ఉంది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. తండ్రి దూరమైన ఇద్దరు ఆడపిల్లలను చూసి మహిళలు కన్నీరు అయ్యారు.

# నూతన తహసీల్దారుకు సన్మానం



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల నూతన తహసీల్దార్గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎ.శ్రీనివాస్‌ను శనివారం మాజీ మండల కోఆప్షన్ గౌస్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# నిజాంపేట విద్యుత్ సబ్ స్టేషన్‌ల కొత్త ఫోన్ నెంబర్లు

ప్రజాపక్షం/నిజాంపేట్;నిజాంపేట మండల విద్యుత్ వినియోదారులకు విద్యుత్ శాఖ వారి కొత్త నెంబర్లను కేటాయించిందని మండల విద్యుత్ శాఖ ఏఈ గణేష్ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలు వస్తే మండలంలోని సబ్ స్టేషన్ల నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. రామాయంపేట ఎడిఇ 8712473364, నిజాంపేట ఏఈ 8712473362, నిజాంపేట సబ్ స్టేషన్ 87124473437, నస్కల్ సబ్ స్టేషన్ 8712473441, బచ్చురాజు పల్లి సబ్ స్టేషన్ 8712473449, కల్యాకుంట సబ్ స్టేషన్ 8712473440, నార్ల పూర్ సబ్ స్టేషన్ 8712473448, ధర్మారం సబ్ స్టేషన్ 8712473439,ఈ నెంబర్లను వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నఈ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కోసం డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ మనుచౌదరి



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : లైసెన్స్ సర్వేయర్ శిక్షణ కోసం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ల్యాండ్ సర్వే ఏడి వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి సిద్దిపేట డిగ్రీకళాశాల సెమినార్ హాల్‌ను లైసెన్స్, సర్వేయర్స్ శిక్షణ కోసం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లైసెన్స్, సర్వేయర్ శిక్షణ కోసం 352 దరఖాస్తు చేసుకోగా, కమిషనర్ సర్వే ల్యాండ్ రికార్డు హైదరాబాద్ ప్రకారం మొదటి విడుతలో శిక్షణ ఇచ్చేందుకు 176 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు మొత్తం 50 పనిదినాల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు.శిక్షణ సమయంలో 176 మందిని రెండు గ్రూపులుగా విభజించి ఒక్కోక్క గ్రూపుకు రెండు రోజుఉల సెమినార్ హాల్‌లో థియరీ క్లాసులు, రెండు రోజులు చొప్పున ఫీల్డు ప్రాక్టికల్ క్లాసులు చేయించటం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న 952లో మొదటి విడుతలో ఎంపిక కాని వారికి ఆగస్టు నెలలో రెండవ విడుత వారికి శిక్షణ ఇచ్చే అవకాశం ఉందన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు పుట్టిన తేది ధృవీకరణ, కులధృవీకరణ, విద్యార్థుల ధృవీకరణ సర్టిఫికేట్లు,పర్జినల్ ,జిరాక్స్ కాపీలతో మొదటిరోజు శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, తహసీల్దార్‌తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో... లయన్స్ క్లబ్ సామాజిక సేవలు




ప్రజాపక్షం/గజ్వేల్:అంతర్జాతీయ స్థాయిలో సామాజిక సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ పేద విద్యార్థులు, ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు శాసన మండలి సభ్యులు డాక్టర్ వెంకట్రామ్ యాదవ రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ చైర్మన్ ఉప్పల మెట్టయ్య గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా కీర్తి గడిచిన లయన్స్ క్లబ్ కొన్ని దేశాలతో భాగస్వామ్యం కలిగి ఉండడం విశేషమని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, అర్హాకలితో అలమటిస్తున్న వారికి నిత్యవసర వస్తువులు, పోషక పదార్థాల పంపిణీ, అనాధ పిల్లలకు వివిధ రకాల సేవలు, ఎంచుకున్న రంగాల్లో యువతను ప్రోత్సహించడం, పల్లెలు, గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజల మన్ననలు పొందుతున్న తెలిపారు. అంతేకాకుండా కరోనా వంటి కష్ట కాలంలో లయన్స్ క్లబ్ అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య గుప్త మాట్లాడుతూ తనకు రెండవ సారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ కు పూర్వ వైభవం వచ్చేలా దృష్టి పెడతానని చెప్పారు. పేద విద్యార్థులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ సేవా కార్యక్రమాలు కొ నసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ల యన్స్ క్లబ్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, మున్సిపల్ మా జీ చైర్మన్ రాజమౌళి గుప్త, పూర్వ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గోలి సంతోష్ గుప్త, సంజయ్ గుప్త, నేతి శ్రీనివాస్ గుప్త, పరమేశ్వరా చారి, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల పరీక్షకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: గ్రా మ పాలన అధికారుల పరీక్షకు ఏర్పా ట్లు పూర్తి అయినట్లు శనివారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం స్క్రీనింగ్‌టెస్ట్/ అర్హత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు ,గ్రామ పాలన ఆఫీసర్ స్క్రీనింగ్ అర్హత పరీక్ష 25052025న ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు అభ్యర్థి పాస్‌పోర్ట్ ఫోటోను నిర్దేశించిన ప్రదేశంలో అతికించాలి లేకుంటే పరీక్షకు ప్రవేశం నిరాకరించబడుతుందని ,హాల్ టికెట్‌ను పరీక్ష కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద పరీక్షా హాలులో కూడా హాల్ టికెట్ ను చూపించాలని లేని పక్షంలో అభ్యర్థులు పరీక్ష రాయడానికి అనుమతించబడదన్నారు. నామినల్ రోల్స్‌లో అతికించడానికి అభ్యర్థి పరీక్షా హాలులో ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను చూపించాలన్నారు. అభ్యర్థులు అసలు పరీక్ష తేదికి ఒక రోజు ముందు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వారి పరీక్షా కేంద్రం గురించి నిర్ధారించుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు. ఉదయం 10.00 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించరు. అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోకి అనుమతించబడరని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతించబడరని హెచ్చరించారు. అభ్యర్థులు మొబైల్ / సెల్యూలార్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్, బ్లూటూత్ పరికరాలు, మణికట్టు గడియారాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ హోటెల్లు ,పర్సులు నోట్స్, చార్టులు, వదులుగా ఉన్న షీట్లు రికార్డింగ్ పరికరాలను శరీరానికి ,జే బుల్లో పెట్టుకొని తీసుకెళ్లకుండా తనిఖీ చేయబడతారని తె లియజేశారు. అభ్యర్థులు విలువైన వస్తువులు ,వస్తువులను భద్రపరచడానికి ఎటువంటి నిల్వ సౌకర్యాం పరీక్షా కేంద్రాలలో అందుబాటులో లేదనీ అభ్యర్థులు ప రీక్షా హాలులోకి (1) నలుపు /నీలం బాల్ పాయింట్ పె న్నులు (2) హాల్ టికెట్, (3) ప్రభుత్వం జారీ చేసిన ఏదైన గుర్తింపు కార్డు ,ప్రాధాన్యంగా ఆధార్ కార్డు మాత్రమే తీసుకెళ్లాలిని సూచించారు. ఇతర రంగుల పెన్నులు నిషేధించబడ్డాయిని, ఇంక్ /జెల్ పెన్నులను ఉపయోగించవద్దనీ ప రీక్ష సమయంలో హాల్ టికెట్ పై తన సంతకం చేయాలన్నా రు. హాల్ టికెట్‌పైఉన్ననిబంధనలుపాటించాలని తెలిపారు

# ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు వృత్యంతర శిక్షణ కార్యక్రమం


ప్రజాపక్షం/వెల్దుర్తి:వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యెల్దుర్తి లో ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ (వృత్యంతర శిక్ష) ను ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్షణను నిర్వహించగా ఈరోజు శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి ఏ.యాదగిరి వ్యవహరించగా, ఏడు మంది రిసోర్స్ పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కూడా ట్రైనింగ్ లో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆచరించాలని విద్యార్థులలో అభ్యసన ఫలితాలు పెంపొందించాలని, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించాలని విద్యాధికారి ఏ.యాదగిరి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించి శిక్షణను ముగించారు. ఇట్టి కార్యక్రమంలో మండలములోని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్ లు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

# ప్రముఖులకు విగ్రహ ప్రతిష్ఠా ఆహ్వాన పత్రికలు అందజేత

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠంలోని శ్రీదత్తాత్రేయమ హస్వామి, శ్రీశిరిడిసాయిబాబా విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం జూన్ 2వ తేది నుంచి ఉండటంతో శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్ శనివారం పలువురు ప్రముఖులకు ఆహ్వానపత్రికలు అందజేశారు. శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవులరాజిరెడ్డికి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డికి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు లకు ఆహ్వానపత్రికలు అందజేశారు.

# స్వర్ణకారులు సంఘటితంగా ముందుకు సాగాలి

## జిల్లా అధ్యక్షులు పూన రవిచారి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:స్వర్ణకారులు సంఘటితంగా ముందుకు సాగాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూన రవి చారి పిలుపునిచ్చారు. మెదక్ పట్టణ స్వర్ణకార సంఘం వయోజన, యువజన, శ్రీ కాళికాదేవి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రవి చారి మాట్లాడుతూ... కార్పొరేట్ కబంధ హస్తాల్లో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న స్వర్ణకారుల పరిస్థితి అయోమంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల స్వర్ణకారులు కుటుంబ సభ్యులతో మూకుమ్మడి ఆత్మహత్యలే ఇందుకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద స్వర్ణకారులను, విశ్వకర్మలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం మెదక్ పట్టణ వయోజన సంఘం అధ్యక్షులుగా ఏలేశ్వర బ్రహ్మ చారి, ప్రధాన కార్యదర్శిగా ఇటిక్యాల వేణు చారి, కోశాధికారిగా సరాపు కాశీనాథం చారి, ఉపాధ్యక్షులుగా ముత్తాయికోట శ్రీనివాస్ చారి, ముండ్రాయి శ్రీకాంత్ చారి, సర్గన సిద్దిరాములు చారి, దాసోజి శ్రీనివాస్ చారి, రాచపల్లి శ్రీధర్ చారి, సహాయ కార్యదారులుగా తాండూరు కృష్ణ చారి, చెన్నోజి కిషోర్ చారి, చెన్నోజి నేదు చారి, మొల్గింగ్ రాజు చారిలతో ప్రమాణం చేయించారు. గౌరవ అధ్యక్షులుగా దాసోజ్ చంద్రశేఖర్ చారి, గౌరవ సలహా దారుగా జె.ఎల్. శ్రీనివాస్ చారి, పిఆర్ఓగా శంకర్ దయాళ్ చారి, స్పోర్ట్స్ సెక్రటరీగా కరాటే నగేశ్వర్ చారిలు నియామకమయ్యారు. యువజన విభాగం అధ్యక్షులుగా ముత్తోజు రవీంద్రాచారి, కార్యదర్శిగా చెన్నోజీ నరేష్ చారి, కోశాధికారిగా మైలవరం నవీన్ చారి, ఆలయ కమిటీ అధ్యక్షులుగా జగ్గన్నగారి బ్రహ్మచారి,చెన్నోజీ మహేష్ చారి, నల్లనాగుల రాజు చారితోపాటు మిగతా కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కు చెందిన వాస్తు, జ్యోతిష్య శాస్త్ర పండితుడు చెవూరి సుదర్శనా చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ చారి, జువెల్లరి అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బద్దోజు శివరామాచారి ఆధ్వర్యంలో శ్రీ కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/వాజేడు:ఆర్థికంగా నష్టపోయిన, అనారోగ్యం తో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉన్న బాధ్యతలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. మండల పరిధిలోని ఎడ్జెర్లపల్లి గ్రామానికి చెందిన చెన్నం హేమలత 15వేల రూపాయలు, కొంగల గ్రామానికి చెందిన యాలం లత 60 వేల రూపాయలు, మురుమూరు గ్రామానికి చెందిన గుట్టపల్లి చంటి 43 వేల రూపాయలు, జంగాలపల్లి గ్రామానికి చెందిన కొప్పనాతి సుధాకర్ 49 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. మరో ముగ్గురికి చెక్కులు మంజూరు కాగా అందుబాటులో వారు లేక పోవడంతో త్వరలోనే చెక్కులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ, అనారోగ్యానికి గురై ఆస్పత్రి చికిత్స పొందుతూ ఉన్న ప్రతి పేదవాడికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

ప్రజాపక్షం/తొర్రూరు : ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఐ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. సీపీఐ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రెడ్ నంబాల కేశవరావుతో సహా 27మందిని బూటకపు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని ఖండిస్తూ డివిజన్ కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు జాటోతు బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండలను కొనసాగిస్తుందన్నారు. శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదా ఎన్‌కౌంటర్‌లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని అనారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సంతాపం తెలిపారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు తప్పవు

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/చిట్యాల:మండలం లోని గ్రామంలో నకిలి విత్తనాలను,నకిలీ పురుగుమందులను అమ్మిన వారిపై చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా రైతులకు మాయమాటలతో నకిలీ విత్తనాలను బిటి త్రీ అమ్మినచో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మిన కూడా వారి లైసెన్స్ ను రద్దుచేసి షాపులను సీజ్ చేస్తామని తెలిపారు. రైతులను మోసం చేసిన ఎవ్వరిని వదిలి పెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ సన్నీ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :వరంగల్ ఎల్బీ నగర్‌లో నివసిస్తున్న ముజాహిద్ ఒడినపత్రికలో సబ్ ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు సుమారు 25 రోజుల క్రితం ద్విచక్ర వాహనం స్కిడ్ అవడంతో తీవ్రంగా గాయపడిన ఆయనను తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టియూడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ పరామర్శించి ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మైనారిటీ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అవసరమైన సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్ పాషా కార్యదర్శి నయీం కోశాధికారి అమీర్ ఖాన్, సలహాదారులు వహీద్ గుల్షన్ ఇస్మాయిల్ జాబి ఉపాధ్యక్షులు మహమ్మద్ మున్వర్ ఎండి.అక్రం సీనియర్ జర్నలిస్ట్ జాఫర్ మహివారే నిజామాబాద్ స్టాఫ్ రిపోర్టర్ మిర్జా బేగ్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఎండి.నయీమ్, బాబర్ మహమ్మద్ బషీర్ రఫీక్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా సరస్వతి పుష్కరాలలో గంట రవికుమార్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :శనివారం రోజు కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని గోదావరి ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవి మహా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది సరస్వతీ నదీ తల్లిని ప్రార్థించి, సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, దేశాభివృద్ధి కోసం మనస్పూర్తిగా ప్రార్థనలు చేశారు. అలాగే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి కటాక్షం ప్రతి కుటుంబంపై ప్రసరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సరస్వతీ పుష్కరాలలో పాల్గొనడం ఒక పుణ్యసంధర్భం నదిలో స్నానం చేయడం ద్వారా ప్రత్యేక పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారని ఇది భౌతిక ఆధ్యాత్మిక శుద్ధిని తీసుకొస్తుందని తెలిపారు. అలాగే శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ

ప్రజాపక్షం/తొర్రూరు :సిపిఐ మావోయిస్టు పార్టీ అఖిల భారత కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలని తొర్రూరు మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం మండల కార్యదర్శి ఎం.డి.యాకూబ్, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎన్‌కౌంటర్ పేరుతో ఆదివాసీలు, అమాయక ప్రజలను చంపడం ఆపాలని, అమరులకు జోహార్లు అంటూ వారికి నివాళులు అర్పిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు కోరినట్లుగా శాంతి చర్చలు జరపటానికి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్‌తో సైతం యుద్ధం విరమించి చర్చలు జరపడానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వానికి మన దేశ ప్రజలు, రాజ్యాంగం ప్రకారం సర్వహక్కులు ఉన్న ఈ దేశ మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరపరని ప్రశ్నించారు. ఈ దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి చావులు, వలసలు, కుల లింగ వివక్షతలు, ఆధిపత్యం లాంటి సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని దానిని లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. వ్యక్తులను చంపటం ద్వారా రాబోయే విప్లవాన్ని ఆపలేరని, ఆ సమస్యలను పరిష్కరించడమే తప్ప బాధిత ప్రజలు తమకు తోచిన పద్ధతుల్లో తిరగబడుతారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘణపురం లక్ష్మణ్, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి, స్వామి, రైతు సంఘం నాయకులు జి.యాకయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, యూసీఐ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, మాచర్ల మురళి, తొర్రూరు మున్సిపల్ అధ్యక్షుడు , డి.రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంపదను కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్న మోదీ



ప్రజాపక్షం/బచ్చన్నపేట: నరేంద్రమోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను అదానీ, అంబానీలకు అప్పచెప్పడం కోసం నిరుపేదలైన ఆదివాసి గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపుతూ ఆటవీ భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగమేనని ఈ ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు బచ్చన్నపేటోని పాత సినిమా థియేటర్ హాల్‌లో ప్రారంభించారు. ఈ క్లాసులోకి ప్రారంభ సూచికగా సీపీఎం జెండాను రాజు ఆవిష్కరించారు. ఈ శిక్షణ తరగతులకు మినలాపురం ఎల్లయ్య ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా రాజు హాజరై జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు రవీందర్‌రెడ్డి, బాలనారాయణ, రాజు, నర్సింహులు, రాములు, ఎల్లయ్య, బలరాములు, అశోక్, రవీందర్‌రెడ్డి, మనీ, రాములు, నరసింహ, స్వామి, రాజవ్వ, హరి, స్వర్ణ, కవిత, స్వప్న, శిరీష, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

## భారత త్రివిధ దళాలకు వందనం చేస్తూ భారీ ర్యాలీ

ప్రజాపక్షం, తొర్రూరు : ఆపరేషన్ సిందూర్ విజయం పురస్కరించుకొని భారత త్రివిధ దళాలకు వందనం చేస్తూ తొర్రూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని రామకృష్ణ థియేటర్ నుంచి వెంకటేశ్వర సినిమా థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలను చేతపట్టుకొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తరువాత ప్రధాని నరేంద్ర మోదీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి ఒకే ఒక్క రాత్రిలో పాకిస్తాన్‌లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తిస్థాయిలో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ప్రపంచానికి త్రివిధ దళాల సత్తా మరోసారి నిరూపించిందన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా ప్రతీ భారతీయుడు విధిగా తిరంగా ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె కుమార్, పైండ్ల రాజేశ్, గట్టు రాంబాబు, సాయిని ర్యూన్సీ, విష్ణు, శేఖర్, సురేశ్, విజయకుమార్, విజయ, మహేశ్, వినయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మచారి, పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిఅరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన తమ చిన్ననాటి స్నేహితుడు లింగరబోయిన భాస్కర్ ఏప్రిల్ 2వ తేదీన యాదాద్రి జిల్లా ఆలేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. దీంతో అతని కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 200001 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి స్నేహితులందరు తమవంతు సహాయంగా రూ.1లక్ష భాస్కర్ కూతురు అశ్విని పేరుమీద పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి శనివారం పాస్‌బుక్, బాండ్ పేపర్స్ వారి కుటుంబానికి అందించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నా రు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో 199798 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గతంలో ఇక్కడ చదువుకుని కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో రిటైర్డ్ ఉపాధ్యాయ బృందం , పూర్వ విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురువులందరినీ సత్కరించారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచాలి

వ్యవసాయ అధికారి ముంజా మహేష్

ప్రజాపక్షం/వాజేడు;వర్షాకాలం సీజన్ లో వ్యవసాయాలకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారి ముంజ మహేష్ అన్నారు. వాజేడు మండలంలోని పేరూరు రైతు వేదికలో పురుగు మందుల డీలర్లా తో శనివారం మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ సమావేశం నిర్వహించి రైతులందరికీ విత్తనాలు, ఎరువులు మందులు అందుబాటులో ఉంచాలి. అలాగే స్టాక్ బోర్డ్స్ (నిల్వ పట్టి), ధరలు పట్టిక కొనుగోలు దారులకు కనపడేటట్లు పెట్టాలి. ప్రతీరోజు సమాచారం తెలపాలని అన్నారు. అలాగే రైతులకు బిల్లులు ఇవ్వాలి. ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, కాలం చెల్లిన మందులు అమ్మవద్దని డీలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ హరీష్ , డీలర్లు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు నివారించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:**జిల్లాలో భ్రూణ హత్యలు నివారించాలని, జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రజల్లో అవగాహనకల్పిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటి సమావేశం, మెడికల్ టెర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పిసిపిఎన్‌డిటి ఆక్ట్‌లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా ఆబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీడియాట్రిషన్ డాక్టర్ జగదీశ్వర్, ప్రభుత్వ న్యాయవాది నగేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ మీనాక్షి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన డాక్టర్ నాగవాణి, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కెవి రాజు, హెచ్‌ఇఒ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,, ఎడి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# తొలగించిన బిసి కులాలను మళ్లీ బిసి జాబితాలో చేర్చాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించడం జరిగిందని తొలగించిన కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించాలి బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు సామాజిక వర్గాలు ఉన్నాయన్నారు. అయితే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014 లోని 6వ కేంద్ర చట్టం) కింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ జీ వో ఎంఎస్ నెంబర్. 3, 2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాలు /సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులుగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నటువంటి 26 కులాలను తొలగించడం జరిగిందని తెలిపారు. అప్పుడు తొలగించిన 26 కులాలను మళ్లీ చేర్చాలని చూడడం సరైన పద్ధతి కాదన్నారు. బీసీ జాబితాలో కులాలను చేర్చడమే జరుగుతుంది కానీ బీసీ కులాలకు రిజర్వేషన్ల పెంపు మాత్రం జరగడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ జన్మదిన వేడుకులు





**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వివాహ వార్సికోత్సవ వేడుకుల శనివారం జిల్లాలో ఘనంగా జరిగాయి. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు యువ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంతో పాటు బచ్చన్నపేట మండల కేంద్రంలోనూ కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అండగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తూనే ప్రభుత్వానికి మంచిపేరు తేవడం కోసం ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వివావ వార్షికోత్సవ కేక్‌కు కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు తోట సిద్దులు, పోచయ్య, బాలకిషన్, ఆలేటి సిద్దిరాములు, బాల్నె సుధాకర్, వీరమల్లు, భాస్కర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, విధ్యనాథ్, ప్రకాష్ యాదవ్, శివరాత్రి కుమార్, మోటే శ్రీనివాస్, గుర్రం బాలరాజు, ఆల్వాల ఎల్లయ్య, బాలకిషన్‌గౌడ్, ఎండి మసూద్, గిద్దెల రమేష్, సిద్దుల గుట్ట ఛైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, దాచేపల్లి నర్సింగరావు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

**గూడూరు:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్‌గౌడ్ జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్‌గౌడ్ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహేష్‌గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పంతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మహేష్‌కుమార్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.అలాగే బిసి హక్కుల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మహేష్‌కుమార్ గౌడ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ




**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఐదు రోజుల మండల స్థాయి ఎస్జీటీ ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈవో జానకి హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలలో విద్యార్థులలో కనీస పరిజ్ఞానంతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కృత్యపద్ధతిలో జ్ఞానాన్ని అందిస్తూ సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రవీందర్, రిసోర్స్ పర్సన్ నరేందర్, సంపత్, అనిల్, యాదగిరి, శివప్రసాద్, కుమారస్వామి, మహేందర్, భవాని, ఉపాధ్యాయులు, సీఆర్పీ మహాలక్ష్మి పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలో కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దుబ్బగుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుని త ండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు దుబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన దండు సిద్దులు నలుగురు సంతానంలో పెద్దవాడైన దండు కిష్టయ్య (37) భార్యభర్తల మధ్య కుటుంబ కలహాల కారణంగా శనివారం ఉ దయం తన వ్యవసాయ బావి వద్ద ఎవరు లేని సమయంలో చె ట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాని కి చేరుకుని ఎస్ఐ ఎస్కే హమీద్‌కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ నేరస్తుల ఉచ్చులో పడొద్దు

## మరిపెడ సిఐ రాజ్‌కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/మరిపెడ:**ఎవరూ సైబర్ నేరస్థుల వలలో చిక్కుకుని డబ్బులు నష్టపోవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్‌లతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని మరిపెడ సిఐ రాజ్‌కుమార్ గౌడ్ సూచించారు. మరిపెడ మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా సైబర్ క్రైమ్‌పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలతో ఎంఇఓ గాదె అనితాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూమార్కెట్‌లో విరివిగా వాడుతున్న సోషల్ మీడియోలో ఈ అవగాహన కల్పించారు. యాప్‌లను అవసరం మేరకే వాడాలని, దుర్వినియోగం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సంతోష్‌కుమార్, అంజమ్మ, రిసోర్స్ పర్సన్లు లింగాల మహేష్‌గౌడ్, దోమల లింగయ్య, యాదగిరి, వెంకన్న, శ్రీను, మంగు, మంగీలాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.